# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 | సంచిక : 117 | మంగళవారం 30, డిసెంబర్ 2025 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


## ఢిల్లీ హైకోర్టుకు కృతజ్ఞతలు తెలిపిన జూనియర్ ఎన్టీఆర్

**ఎన్టీఆర్ వ్యక్తిగత హక్కుల పరిరక్షణపై ఇటీవల కోర్టు కీలక ఆదేశాలు**
**డిజిటల్ యుగంలో తన హక్కులు కాపాడారంటూ ఎన్టీఆర్ హర్షం**
**న్యాయవాదుల బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు**



02

అసెంబ్లీ నుంచి వెంటనే ఎందుకు వెళ్లారో

## కేసీఆర్‌నే అడగాలి

**నేను కేసీఆర్ మాట్లాడుకున్న విషయాలు అక్కడ అడగండి..**
**ప్రతి ఒక్క సభ్యుడిని మేము గౌరవిస్తాం: సీఎం రేవంత్ రెడ్డి**



03

# పాత బాస్ కోసమే రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టును నిలిపివేశారు

**పాత బాస్ చంద్రబాబును మెప్పించడానికే పాలమూరు ప్రాజెక్టును ఆపారన్న కేటీఆర్**
**కేసీఆర్‌కు పేరు వస్తుందన్న భయంతో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపణ**
**ఆర్థిక ప్రయోజనాల కోసమే జీహెచ్ఎంసీ విభజనకు కుట్ర అంటూ ఫైరర్**
**ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ కావడం లేదని సీఎం చెప్పగలరా అని ప్రశ్న**
**కాంగ్రెస్ ప్రభుత్వంపై సర్పంచ్ ఎన్నికలే ప్రజా తీర్పు అని ఉద్ఘాటన**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 'పాత బాస్', ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబును ప్రసన్నం చేసుకునేందుకే పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మాజీ సీఎం కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే భయంతో పాటు, చంద్రబాబుకు ఆగ్రహం కలుగుతుందనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి పనులను ముందుకు సాగనీయడం లేదని ఆయన విమర్శించారు. సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, పాలమూరు ప్రాజెక్టుకు కేవలం 45 టీఎంసీల కేటాయింపులను అంగీకరించడం రాష్ట్రానికి నష్టదాయకమని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కృష్ణా జలాల్లో 299 టీఎంసీలకు అంగీకరించిందని, దాని ఆధారంగానే బీఆర్ఎస్ ప్రభుత్వం ..మిగతా 2లో



### సీఎం రేవంత్ తిట్లు నాకు దీవెనలు

**తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ జనం గుండెల్లో ఉన్నారని వ్యాఖ్య**
**నన్ను తిడితే పడతానేమో.. కేసీఆర్ ను తిడితే సహించబోనని వార్నింగ్**
**రేవంత్ రెడ్డి దోపిడీని అడ్డుకుంటున్నందుకే నన్ను తిడుతున్నారని కేటీఆర్ విమర్శ**


02

## పాలమూరు మీద ఎందుకింత వివక్ష..?

**PRLISపై బీఆర్ఎస్ పాలనపై ఉత్తమ్ విమర్శలు**
**డీపీఆర్ ఆలస్యం.. వేల కోట్ల ఖర్చుపై ప్రశ్నలు**
**పాలమూరుకు వివక్షే కారణమా..?**
**90 టీఎంసీలతో ప్రాజెక్టు పూర్తి చేస్తాం : మంత్రి ఉత్తమ్**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (PRLIS) విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం ..మిగతా 2లో



## కేసీఆర్, నేను మాట్లాడుకున్నది మీకెలా చెబుతాను

**ఆసుపత్రికి వెళ్లి కూడా కేసీఆర్‌ను కలిశానని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి**
**బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకునే పనిలో ఉందని వ్యాఖ్యలు**
**సభలో ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు మంత్రులు సిద్ధం కావాలని దిశానిర్దేశం**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో తాను మాట్లాడిన విషయాలు మీకెలా చెబుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు అసెంబ్లీకి హాజరైన ..మిగతా 2లో



## అసెంబ్లీని 15 రోజులు జరపాల్సిందే..

**అసెంబ్లీలో ముగిసిన BAC సమావేశం**
**సభ 15 రోజులు జరపాలని పట్టు పట్టాం**
**వారం రోజులు జరుపుతామన్నారు**
**పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అనుమతి ఇవ్వాలని అడిగాం. -హరీష్**



హైదరాబాద్, (ప్రజాస్వరం):

తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాల నిర్వహణపై స్పష్టతనిచ్చేందుకు నిర్వహించిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (BAC) సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ..మిగతా 3లో

## రైడ్ క్యాన్సిల్ చేస్తే ఈచలాన్.. యూనిఫాం మస్ట్.!

**న్యూ ఇయర్ ట్రాఫిక్ రూల్స్ ఇవే.!**
**న్యూ ఇయర్ నైట్‌కి సైబరాబాద్ హై అలర్ట్**
**రైడ్ రిఫ్యూజ్ చేస్తే ఈ-చలాన్ తప్పదు**
**డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు**
**యూనిఫాం, డాక్యుమెంట్స్ తప్పనిసరి**




హైదరాబాద్, (ప్రజాస్వరం):

2026 నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ నగర వాసులకు విజ్ఞప్తి చేసింది. వేడుకల పేరుతో అతిగా ప్రవర్తించే వారు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. డిసెంబర్ 31 రాత్రి సైబరాబాద్ పరిధిలోని అన్ని ప్రధాన ..మిగతా 3లో

## పాక్ ఆర్మీపై బలూచిస్థాన్ సాయుధుల మెరుపుదాడులు..

**బలూచిస్థాన్‌లో భీకర దాడులు**
**పలు ప్రాంతాల్లో సైనిక స్థావరాలే లక్ష్యం**
**దాడులకు బాధ్యత వహించిన బీఎల్ఏ, బీఎల్ఎఫ్, బీఆర్జీ సంస్థలు**
**సీపెక్ మార్గంలో సైనిక వాహనంపై రిమోట్ కంట్రోల్ బాంబు దాడి**
**బలూచిస్థాన్ స్వాతంత్ర్యం కోసమే దాడులని ప్రకటించిన బలోచ్ గ్రూపులు**



02

## బోగస్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు

**గల్ఫ్‌లోని తెలంగాణ ప్రజల ఇబ్బందులపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్**
**ప్రవాసుల సమస్యల కోసం ప్రవాసీ ప్రజావాణి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడి**
**టామ్ కామ్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వెల్లడి**



హైదరాబాద్, (ప్రజాస్వరం):

గల్ఫ్‌లోని తెలంగాణ ప్రజల సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని అసెంబ్లీ వేదికగా ఆయన సూచించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన ..మిగతా 2లో

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం

**అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా**
**బంగ్లాదేశీయులు ఇక్కడి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం**
**అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా భావిస్తోందని ఆరోపణ**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులకు ముప్పుగా పరిణమిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు ..మిగతా 2లో



# బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం

మొదటిపేజీ తరువాయి

బ్యాంకుగా చూస్తోందని ఆయన ఆరోపించారు.
ఆ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తోందని విమర్శించారు. అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు.
బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు.



# అసెంబ్లీ నుంచి వెంటనే ఎందుకు వెళ్లారో కేసీఆర్‌నే అడగాలి

- నేను కేసీఆర్ మాట్లాడుకున్న విషయాలు అక్కడ అడగండి..
- ప్రతి ఒక్క సభ్యుడిని మేము గౌరవిస్తాం: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (ప్రజాస్వరం):

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన మొదటి ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి కరచాలనం చేశారు. ఇక, సమావేశాలు ప్రారంభమైన కొద్దీసేటికే కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు. కాగా, మీడియాతో చిట్ చాట్ లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నేను కేసీఆర్ మాట్లాడుకున్న విషయాలు అక్కడ అడగండి.. అక్కడ అడగాల్సిన విషయాలు ఇక్కడ అడగడం ఎందుకు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ ను కలవడం ఇది రెండో సారి.. మొదటి సారి కాదని సూచించారు. హాస్పిటల్ లో ఉన్నప్పుడు కూడా కలిశాను అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
అయితే, అసెంబ్లీ సమావేశాల మధ్యలోనే కేసీఆర్ ఎందుకు వెళ్ళిపోయారో ఆయన్నే అడగండి అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సభలోని సభ్యులను గౌరవిస్తాం.. పార్లమెంట్ సెంట్రల్ హాల్ మాదిరి.. మనకు కూడా సెంట్రల్ హాల్ ఉంటుంది.. అందులోకి ఎమ్మెల్యేలు, మంత్రులు అందరికీ యాక్సెస్ ఉంటుంది.. మాజీ ఎమ్మెల్యేలు కూడా సెంట్రల్ హాల్లోకి వచ్చేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రుల సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. నీటి వాటాల విషయంలో మంత్రులు అందరూ అలర్టుగా ఉండాలని సూచించారు. సభకు మంత్రుల అటెండెన్స్ మిస్ కావొద్దు.. బీఆర్ఎస్ పార్టీ తమ ఉనికిని కాపాడుకునే పనిలో ఉంది.. ప్రతిపక్షాలకు కౌంటర్ కు సిద్ధం కావాలని తెలిపారు. జిల్లాల వారీగా మంత్రులు ఆటాకింగ్ కు సిద్ధంగా ఉండాలి.. పాయింట్ అఫ్ ఆర్డర్ ముఖ్యం.. ప్రతిపక్షం అడిగే ప్రతీ అంశానికి సమాధానం ఇవ్వాలని వెల్లడించారు. 4వ తేదీన మళ్ళీ బీఏసీ పెడతామని రేవంత్ రెడ్డి తెలియజేశారు.

# ఢిల్లీ హైకోర్టుకు కృతజ్ఞతలు తెలిపిన జూనియర్ ఎన్టీఆర్

- ఎన్టీఆర్ వ్యక్తిగత హక్కుల పరిరక్షణపై ఇటీవల కోర్టు కీలక ఆదేశాలు
- డిజిటల్ యుగంలో తన హక్కులు కాపాడారంటూ ఎన్టీఆర్ హర్షం
- న్యాయవాదుల బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు



హైదరాబాద్, (ప్రజాస్వరం):

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ఢిల్లీ హైకోర్టుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో తన వ్యక్తిగత హక్కులను (పర్సనాలిటీ రైట్స్) కాపాడుతూ న్యాయస్థానం ఇచ్చిన రక్షణ ఉత్తర్వులపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. ఇటీవల జూనియర్ ఎన్టీఆర్‌కు సంబంధించిన పర్సనాలిటీ హక్కుల పరిరక్షణ కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆయన అనుమతి లేకుండా ఆయన పేరు, చిత్రం, వాయిస్ వంటివాటిని వాణిజ్యపరంగా గానీ, ఇతర అవసరాలకు గానీ దుర్వినియోగం చేయకుండా ఈ ఉత్తర్వులు నిరోధిస్తాయి. ఈ న్యాయపోరాటంలో తనకు మద్దతుగా నిలిచిన సుప్రీంకోర్టు న్యాయవాదులు డాక్టర్ బాలజానకి శ్రీనివాసన్, డాక్టర్ అల్కా డాకర్‌లతో పాటు రైట్స్ అండ్ మార్క్స్ సంస్థకు చెందిన రాజేందర్, ఆయన బృందానికి కూడా ఎన్టీఆర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి నిరంతర మద్దతుకు తాను ఎంతో రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

## 'పాత బాస్' కోసమే రేవంత్ రెడ్డి

# ఆ ప్రాజెక్టును నిలిపివేశారు

మొదటిపేజీ తరువాయి


కేటాయింపులు పెంచాలని కేంద్రాన్ని కోరిందని గుర్తుచేశారు. కేసీఆర్ చిత్తశుద్ధి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిందని, దానిపై ఎన్ని విచారణలు జరిపినా రాజకీయంగా తమకు నష్టం లేదని, నీళ్లు ఇచ్చిందెవరో ప్రజలకు తెలుసని అన్నారు.
ఆర్థిక ప్రయోజనాల కోసమే, మర్చంట్ బ్యాంకర్లు, బ్రోకర్ల సలహాతో జీహెచ్ఎంసీని మూడు భాగాలుగా విభజించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని, అసెంబ్లీలో చర్చిస్తామని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై స్పందిస్తూ, నిఘా వ్యవస్థలు నెహ్రూ కాలం నుంచి ఉన్నాయని, ప్రస్తుతం ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ కావడం లేదని సీఎం కచ్చితంగా చెప్పగలరా అని ప్రశ్నించారు.
సిట్‌లు, విచారణల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల ఫలితాలే కాంగ్రెస్ పాలనపై ప్రజా తీర్పు అని, రెండేళ్లలోనే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించారని ఆయన వ్యాఖ్యానించారు.



# పాలమూరు మీద ఎందుకింత వివక్ష..?

మొదటిపేజీ తరువాయి

దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.
ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనాన్ని మంత్రి ఎండగట్టారు. 2015లో ఈ ప్రాజెక్టు కోసం జీవో జారీ చేసినప్పటికీ, కేంద్ర జల సంఘానికి (CWC) డీపీఆర్ (Detailed Project Report) సమర్పించడానికి నాటి ప్రభుత్వానికి ఏడేళ్ల మూడు నెలల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. ఆశ్చర్యకరంగా, డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు చేశారని, ఇది వారి పాలనలోని అస్తవ్యస్త విధానాలకు నిదర్శనమని విమర్శించారు.
"కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, దాని సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచిన కేసీఆర్.. పాలమూరు రంగారెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపారు" అని ఉత్తమ్ ఆరోపించారు. పాలమూరు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి తగ్గించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా, ప్రాజెక్టు పనులను ఉద్దేశపూర్వకంగానే నెమ్మదిగా (Slow down) చేయాలని నాటి రాజకీయ పెద్దలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. "అసలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 70,000 కోట్లకు పైగా ఉంటే,




బీఆర్ఎస్ హయాంలో జరిగింది కేవలం రూ. 27,000 కోట్ల పనులు మాత్రమే. ఇది 90 శాతం ఎలా అవుతుంది?" అని ఆయన ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి వాటిని కూడా తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు.
బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తమ ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతోనే పూర్తి చేసి తీరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తాము అధికారంలోకి వచ్చాక 11 పంపుల ఇన్‌స్టాలేషన్ పూర్తి చేశామని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడించారు.

# సీఎం రేవంత్ తిట్లు నాకు దీవెనలు

- తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ జనం గుండెల్లో ఉన్నారని వ్యాఖ్య
- నన్ను తిడితే పడతానేమో.. కేసీఆర్ ను తిడితే సహించబోనని వార్నింగ్
- రేవంత్ రెడ్డి దోపిడీని అడ్డుకుంటున్నందుకే నన్ను తిడుతున్నారని కేటీఆర్ విమర్శ

హైదరాబాద్, (ప్రజాస్వరం):

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ రోజు ఉదయం అసెంబ్లీకి వచ్చిన విషయం తెలిసిందే. సభలో తన సీటులో కూర్చున్న కేసీఆర్ వద్దకు వెళ్లి మరీ సీఎం రేవంత్ రెడ్డి పలకరించడం, ఆయనతో కరచాలనం చేసి ఆరోగ్యం గురించి వాకబు చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.
ఈ ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా స్పందించారు. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలని, అయితే, ఇదే సంస్కారం బయట మాటల్లో కూడా ఉంటే ఇంకా బాగుంటుందని అన్నారు. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదేనని పేర్కొన్నారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ గౌరవం ఉందని కేటీఆర్ చెప్పారు.

**రంధ్రాన్వేషణ మానుకోవాలి..**

పాలమూరురంగారెడ్డి విషయంలో రంధ్రాన్వేషణ మానుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ హితవు పలికారు. కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే పాలమూరురంగారెడ్డి పనులను ప్రభుత్వం చేయటంలేదని ఆరోపించారు. దీని వల్ల అంతిమంగా రాష్ట్రానికే నష్టమని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ చిత్తశుద్ధిని కాళేశ్వరం విషయంలో చూడాలని అన్నారు. గోదావరిలో నీటి హక్కుల కోసమే కాళేశ్వరం అదనపు టీఎంసీ పనులను కేసీఆర్ చేపట్టారని చెప్పారు. రేవంత్ రెడ్డి దోపిడీని అడుగడుగునా అడ్డుకుంటున్నందుకే నన్ను తిడుతున్నారు.. ఆయన తిట్లే నాకు దీవెనలు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'నన్ను తిడితే పడతానేమో కానీ.. కేసీఆర్‌ను అంటే మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదు' అని హెచ్చరించారు.

**పార్టీని వీడిన వారిని మళ్లీ తీసుకోబోం..**

అధికారం కోల్పోగానే, ఆదరించిన పార్టీని వీడిన నేతలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించకూడదనేది తన అభిప్రాయమని కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వెళ్లిన నేతల నియోజకవర్గాల్లో ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచారని ప్రశ్నించారు. నేతల బలంలేకున్నా కూడా బీఆర్ఎస్ కార్యకర్తలు సర్పంచ్‌లను గెలిపించుకున్నారని చెప్పారు.

**క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మారాయి..**

అసెంబ్లీ ఎన్నికల నాటికి ఇప్పటికి పరిస్థితులు మారాయని కేటీఆర్ చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో ఎదురైన వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ సర్కారు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదని విమర్శించారు. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసం.. అదికూడా తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# పాక్ ఆర్మీపై బలూచిస్థాన్ సాయుధుల మెరుపుదాడులు...

- బలూచిస్థాన్‌లో భీకర దాడులు
- పలు ప్రాంతాల్లో సైనిక స్థావరాలే లక్ష్యం
- దాడులకు బాధ్యత వహించిన బీఎల్ఏ, బీఎల్ఎఫ్, బీఆర్‌జీ సంస్థలు
- సీపెక్ మార్గంలో సైనిక వాహనంపై రిమోట్ కంట్రోల్ బాంబు దాడి
- బలూచిస్థాన్ స్వాతంత్ర్యం కోసమే దాడులని ప్రకటించిన బలోచ్ గ్రూపులు



పాకిస్థాన్, (ప్రజాస్వరం):

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని వారాలుగా బలోచ్ వేర్పాటువాద సాయుధ గ్రూపులు జరిపిన వరుస దాడుల్లో కనీసం 15 మంది పాకిస్థానీ సైనికులు మరణించారు. ప్రావిన్స్‌లోని కెచ్, పంజ్‌గూర్, తుర్బాత్, సురబ్, నసీరాబాద్ వంటి పలు ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయి. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ), బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్), బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) అనే మూడు సంస్థలు ఈ దాడులకు బాధ్యత వహిస్తున్నట్లు సోమవారం స్థానిక మీడియా వెల్లడించింది.
డిసెంబర్ 23న కెచ్ జిల్లాలోని తేజాబన్ ప్రాంతంలో పాక్ ఆర్మీ పోస్టుపై తమ ఫైటర్లు దాడి చేసి ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్ఏ ప్రతినిధి జీయండ్ బలోచ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆటోమేటిక్ ఆయుధాలు, గ్రెనేడ్ లాంచర్లతో ఈ దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 25న చైనాపాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపెక్) మార్గంలో సైనిక వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని రిమోట్ కంట్రోల్ బాంబును పేల్చినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు చనిపోగా, మరో నలుగురు గాయపడ్డారని వెల్లడించారు. అలాగే, తుర్బాత్‌లో పాక్ సైన్యం వినియోగిస్తున్న కమ్యూనికేషన్ టవర్‌ను ఆదివారం పేల్చివేసినట్లు 'ది బలూచిస్థాన్ పోస్ట్' పేర్కొంది.
మరోవైపు, డిసెంబర్ 27న సురబ్ జిల్లాలోని ఆర్‌సీడీ హైవేపై వాహనాలను అడ్డగించి, సైందక్ మైనింగ్ ప్రాజెక్టుకు చెందిన ట్రక్కులకు భద్రతగా వస్తున్న కాన్వాయ్‌పై దాడి చేసినట్లు బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) ప్రకటించింది. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు మరణించినట్లు ఆ సంస్థ ప్రతినిధి మేజర్ గ్వాహ్రామ్ బలోచ్ తెలిపారు.
నసీరాబాద్ జిల్లాలో శనివారం రాత్రి పాక్ సైనిక కాన్వాయ్‌తో తమ ఫైటర్లకు గంటపాటు ఎదురుకాల్పులు జరిగాయని, ఈ ఘటనలో ఇద్దరు సైనికులు మరణించారని బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) ప్రకటించింది. బలూచిస్థాన్ స్వాతంత్ర్యం వచ్చేవరకు ఇలాంటి దాడులు కొనసాగిస్తామని ఆ సంస్థ స్పష్టం చేసింది.

# బోగస్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు

మొదటిపేజీ తరువాయి

సందర్భంగా, గల్ఫ్‌లో నివసిస్తున్న తెలంగాణ ప్రజల సమస్యలను పలువురు సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, నకిలీ ఏజెంట్లను విశ్వసించి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రవాసుల సమస్యలను స్వీకరించడానికి ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గల్ఫ్‌కు వెళ్లే కార్మికుల సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ద్వారా విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా, వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. టామ్‌కామ్ ద్వారా మాత్రమే విదేశాలకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ సంస్థలో శిక్షణ పొంది ఇతర దేశాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. నైపుణ్యం కలిగిన యువతకు గల్ఫ్‌తో పాటు ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టామ్‌కామ్‌ను ఏర్పాటు చేసిందని ఆయన స్పష్టం చేశారు.



# కేసీఆర్, నేను మాట్లాడుకున్నది మీకెలా చెబుతాను

**మొదటిపేజీ తరువాయి**

కేసీఆర్ కొద్ది నిమిషాల్లోనే వెళ్లిపోయారు. శాసనసభ ప్రారంభం కాగానే రేవంత్ రెడ్డి, కేసీఆర్ వద్దకు వెళ్లి కరచాలనం చేసి ఆయన క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ సభలో రెండు నిమిషాలు మాత్రమే ఉన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్‌ను అసెంబ్లీలో మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు.

అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రతి సభ్యుడిని తాము గౌరవిస్తామని, కేసీఆర్‌ను ఈరోజే కాకుండా, ఆసుపత్రిలో ఉన్నప్పుడు కూడా కలిశానని గుర్తు చేశారు. అసెంబ్లీ నుంచి ఆయన వెంటనే ఎందుకు వెళ్లారో కేసీఆర్‌నే అడగాలని అన్నారు. మీరిద్దరు ఏం మాట్లాడుకున్నారని విలేకరులు ప్రశ్నించగా, తామిద్దరం మాట్లాడుకున్నది మీకెలా చెబుతామని బదులిచ్చారు. ప్రస్తుతం బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. సభలో ప్రతిపక్షాల విమర్శలకు ధీటుగా సమాధానం చెప్పేందుకు మంత్రులు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాల వారీగా మంత్రులు ఎదురుదాడికి సిద్ధం కావాలని అన్నారు. సభలో పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు ప్రాధాన్యత ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని సూచించారు. జనవరి 4 వరకు సభ జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.



# అసెంబ్లీని 15 రోజులు జరపాల్సిందే..

**మొదటిపేజీ తరువాయి**

తరపున మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని, సభ నిర్వహణ తీరుపై పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం సభను ఎక్కువ రోజులు నిర్వహించాలని ఆయన గట్టిగా పట్టుబట్టారు.

బీఏసీ సమావేశం అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయని, అందుకే అసెంబ్లీని కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. కేవలం వారం రోజుల్లో ప్రజా సమస్యలన్నింటిపై చర్చించడం సాధ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం కేవలం మూడు లేదా నాలుగు రోజులతో సభను ముగించే ప్రయత్నం చేయకూడదని ఆయన స్పష్టం చేశారు.

ప్రతిపక్షాల డిమాండ్లపై ప్రభుత్వం స్పందిస్తూ.. ప్రస్తుతం ఒక వారం పాటు సమావేశాలను నిర్వహించేందుకు అంగీకరించింది. అయితే, ఆ తర్వాత పరిస్థితులను బట్టి సమావేశాలను మరిన్ని రోజులు పొడిగించే అంశంపై మరోసారి బీఏసీ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు హరీష్ రావు వెల్లడించారు. దీనివల్ల సభ ఎన్ని రోజులు జరుగుతుందనే దానిపై ఇంకా పూర్తిస్థాయి స్పష్టత రావాల్సి ఉంది.

నదీ జలాల అంశంపై సభలో ఇప్పటికే రాజకీయం వేడెక్కింది. ప్రభుత్వం ఈ అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ (PPT) ఇచ్చేందుకు సిద్ధమవుతుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా తాము కూడా పీపీటీ ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని బీఏసీ సమావేశంలో కోరింది. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని, ప్రాజెక్టుల వివరాలను ప్రజలకు వివరించేందుకు తమకు కూడా సమాన అవకాశం ఇవ్వాలని హరీష్ రావు కోరారు.




అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే బీఏసీలో జరిగిన ఈ చర్చలు చూస్తుంటే, రాబోయే రోజుల్లో సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరేలా కనిపిస్తోంది. వారం రోజుల సమావేశాల్లో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది, ప్రతిపక్షం ప్రభుత్వంపై ఎలాంటి అస్త్రాలను ప్రయోగిస్తుందనేది వేచి చూడాలి.

# రైడ్ క్యాన్సిల్ చేస్తే ఈచలాన్.. యూనిఫాం మస్ట్.!

**మొదటిపేజీ తరువాయి**

రహదారులపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో డిసెంబర్ 31 సాయంత్రం 8 గంటల నుంచే సైబరాబాద్ వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు ప్రారంభం కానున్నాయి. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మితిమీరిన వేగాన్ని అరికట్టేందుకు 100కు పైగా ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిని గుర్తించేందుకు అత్యాధునిక కెమెరాలను కూడా వినియోగిస్తున్నారు.

క్యాబ్, ట్యాక్సీ , ఆటో డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించాలి. వాహనానికి సంబంధించిన అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలి. ప్రయాణికులు కోరినప్పుడు రైడ్‌ను నిరాకరిస్తే (Refusal) ఈచలాన్ ద్వారా రూ. 500 జరిమానా విధిస్తారు. పండుగ పేరుతో ప్రయాణికుల నుండి అదనపు డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు.మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడితే రూ. 10,000 జరిమానా లేదా జైలు శిక్ష విధిస్తారు. వాహనాన్ని తక్షణమే సీజ్ చేస్తారు. నిబంధనలు పదే పదే ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేయాలని ఆర్టీఓ అధికారులకు సిఫార్సు చేస్తారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలు చేస్తే, కొత్త శిక్షా స్మృతి (BNS) ప్రకారం బాధ్యులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు.

బార్ , పబ్‌ల నిర్వాహకులు తమ కస్టమర్లు మద్యం తాగి వాహనాలు నడపకుండా చూడాలి. తాగి వాహనం నడిపే వారికి సహకరించినా లేదా వారికి ప్రత్యామ్నాయ రవాణా ఏర్పాట్లు (Drivers/Cabs) చేయకపోయినా సదరు యాజమాన్యాలపై కేసులు నమోదు చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు. మైనర్లు వాహనం నడిపితే వాహన యజమాని , డ్రైవర్ ఇద్దరిపై కేసులు పెడతారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలు, సరైన డాక్యుమెంట్లు లేని వాహనాలను వెంటనే సీజ్ చేసి ఆర్టీఓకు తరలిస్తారు. వాహనాల్లో భారీ శబ్దంతో మ్యూజిక్ పెట్టడం నిషేధం.

ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకపోవడం , ర్యాష్ డ్రైవింగ్‌పై డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచుతారు. న్యూ ఇయర్ వేడుకలను బాధ్యతాయుతంగా జరుపుకోవాలని, మద్యం సేవించిన వారు డ్రైవర్లను నియమించుకోవాలని లేదా క్యాబ్ సేవలను వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో కొత్త ఏడాదిని ఆహ్వానించడానికి ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.




# ఆరేపల్లి గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసమే వైద్య శిబిరం

**దౌల్తాబాద్ డిసెంబర్ 29(ప్రజాస్వరం )**

ఆరెపల్లి గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసమే మేడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని ఆరేపల్లి గ్రామ సర్పంచ్ కర్రోల్ల దివ్య కృష్ణ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.శిబిరంలో సుమారు 80 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు రక్తపోటు, షుగర్ వంటి ఆరోగ్య సమస్యలను కూడా పరీక్షించినట్లు వైద్యులు తెలిపారు. వైద్య పరీక్షల్లో క్లిష్టమైన ఆరోగ్య సమస్యలు గుర్తించిన 16 మందిని వివిధ శస్త్ర చికిత్సల కోసం మేడిసిటీ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఉచితంగా నిపుణుల వైద్య సేవలు అందించడంతో గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరెపల్లి ఉపసర్పంచ్ వీరేశం, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాకి మల్లేశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లాగౌడ్, వార్డు సభ్యులు కొమురయ్య, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# అప్పారెడ్డి గూడెంలో ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం


- **ముఖ్య అతిథిగా హాజరైన గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

**షాబాద్,డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

షాబాద్ మండలంలోని అప్పారెడ్డి గూడ గ్రామంలో నూతన సర్పంచ్ పోలేపల్లి సందీప్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ శ్రీ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అప్పారెడ్డి గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన 4వ వార్డు సభ్యుడు జగదీష్ గౌడ్, బీజేపీ పార్టీకి చెందిన మిద్దెల వెంకటేష్‌తో పాటు పది మంది బీఆర్ఎస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, అంతారం సర్పంచ్ ఈగ ప్రభాకర్ రెడ్డి, నాగర్‌గూడ సర్పంచ్ స్వరూప మహేందర్ గౌడ్, సంకపల్లి గూడా సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య, తాళ్లపల్లి సర్పంచ్ తాళ్ల మాణిక్యం గౌడ్, షాబాద్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ దండు రాహుల్, సర్దార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవ రెడ్డి, మాజీ సర్పంచులు బేగరి ఆంజనేయులు, బండ సతీష్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.







# కీసర సర్కిల్‌లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

**కీసర,డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్‌లో శానిటేషన్ పనులను బలోపేతం చేయడానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టబడనుంది. సోమవారం డిప్యూటీ కమిషనర్ వసంత కీసర, దమ్మాయిగూడ, జవహర్‌నగర్, శామీర్‌పేట కార్యాలయాల అధికారులతో సమావేశం నిర్వహించారు. సభలో, ఇంటి పన్నుల వసూలును వేగవంతం చేయడం, శానిటేషన్ పనులను సమర్థవంతంగా అమలు చేయడం కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 29, 2025 నుంచి జనవరి 31, 2026 వరకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని నిర్ణయించామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

"ప్రజల్లో శానిటేషన్ పట్ల అవగాహన పెంపొందించడం, ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం ప్రధాన లక్ష్యం" అని డీసీ పేర్కొన్నారు.



# యూరియా కొరత లేదని స్పష్టం చేసిన కలెక్టర్

- **రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: కలెక్టర్ మను చౌదరి**

**మేడ్చల్–మల్కాజిగిరి,డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

మేడ్చల్ జిల్లాకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వల్లో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు లోనుకావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 773 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి సేల్ కౌంటర్ వద్ద షామియానాలు, త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 6 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న నిల్వలు సాగుకు సరిపోతాయని, అవసరాన్ని బట్టి అదనపు సరఫరాలు కూడా క్రమం తప్పకుండా అందుతున్నాయని కలెక్టర్ భరోసా ఇచ్చారు.





యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా సరఫరాలో ఎలాంటి సమస్యలు ఎదురైతే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు. అవసరానికి మించి కొనుగోలు చేయకుండా శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని కలెక్టర్ కోరారు.

# యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**కుత్బుల్లాపూర్,డిసెంబర్ 29(ప్రజాస్వరం)**

సుచిత్ర సర్కిల్ లో జరిగిన యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఇందులో పాల్గొన్న ప్రజలు మరియు యాంటీ కరప్షన్ టీం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరుపుతామని యాంటీ కరప్షన్ డైరెక్టర్ దొడ్ల నాగేశ్వర్ రెడ్డి ,వైస్ చైర్మన్ ప్రశాంత్ ముదిరాజ్ ,డిస్ట్రిక్ట్ డైరెక్టర్ లక్ష్మా రెడ్డి,డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ యోగి,డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ భాస్కర్ మరియు టీం సభ్యులు పేర్కొన్నారు...ఇందులో భాగంగ ప్రతి ఒక్కరు స్పందించి సంతకాల సేకరణకు మరియు ఇతర కార్యక్రమాలకు మాకు తదితర కార్యక్రమాలకు సహకరించాలని టీం సభ్యులు కోరడం జరిగింది మరియు హర్షం వక్తం చేశారు.





# వీధి లైట్లు ఏర్పాటు చేయండి

**మాసాయిపేట డిసెంబర్ 30 (ప్రజాస్వరం)**

మండల కేంద్రంలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. వీధి దీపాలు సక్రమంగా లేకపోవడంతో రాత్రి సమయంలో ఇబ్బందులు కలుగుతున్నట్లు తెలిపారు. వీధి దీపాలు లేకపోవడంతో దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉందని వాపోయారు. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ప్రధాన రహదారులు, వీధుల్లో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు.

## పెద్ద చెరువు ఆయకట్టు
# సాగుకు తైబంది

**మాసాయిపేట డిసెంబర్ 30 (ప్రజాస్వరం)**

పెద్ద చెరువు ఆయకట్టు సాగుకు తైబంది నిర్వాహణకు సమావేశం నిర్వహించారు. సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతులతో సమావేశం జరిపారు. గతంలో జరిగిన సాగుకు అదనంగా ఆయకట్టు సాగు చేసేందుకు రైతులు డిమాండ్ చేశారు. రైతులతో సమావేశం నిర్వహించి ఆయకట్టు సాగుకు తైబంది నిర్వహించారు. రైతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఆర్ఐ ధన్ సింగ్ సొసైటీ డైరెక్టర్ ఊదండపురం నరసింహం శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు కాంగ్రెస్ శ్రీకాంత్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు





# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన డాక్టర్ పురుషోత్తం, మణికాంత్ ఏర్పుల...

- **గ్రామ సమస్యల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తా..**

**గజ్వేల్/వర్గల్ డిసెంబర్ 29 ప్రజాస్వరం**

తాను కష్టరిజీతంలో నలుగురికి అండగా ఉండాలనే లక్ష్యంగా పెట్టుకుని విద్యార్థులకు, గ్రామ సమస్యల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నాడు గ్రామీణ వైద్యుడు పురుషోత్తం.సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి ఖల్సా గ్రామంలో ప్రజలకు వైద్యుడిగా డాక్టర్ పురుషోత్తం సేవలందిస్తున్నారు. అయితే గ్రామంలో విద్యార్థులు పాఠశాలకు వెళ్ళేందుకు సైకిల్ లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకుని 25 సైకిలను అందజేసి అండగా నిలిచారు డాక్టర్ పురుషోత్తం.. అయితే మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థుల నీటి కొరత సమస్యను గూర్చి తెలుసుకుని నేడు విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు గాను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయించి స్తానిక ప్రజాప్రతినిధులు,గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు వైద్యుడు పురుషోత్తం.నలుగురు కి కష్టాల్లో తను పాలుపంచుకోవడం సంతోషాన్నిస్తుందన్నారు ఆయన. గ్రామంలోని సమస్యలను గూర్చి తెలుసుకుని ఇలా డాక్టర్ అండగా ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు తునికి ఖల్సా విద్యార్థులు,గ్రామస్తులు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండగల్ల గణేష్ , ఉపసర్పంచ్ గంగుమల్ల లక్ష్మి కొండల్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి గౌడ్ మాజీ సర్పంచ్ జానీ మాజీ ఉపసర్పంచ్ రామ్ లక్ష్మణ్, వార్డు సభ్యులు గుడ్ల భరత్ గౌడ్, గుండమైన మహేష్, ముత్తా మహేష్,నాయకులు శ్రీరామ్ నరసింహులు జెల్ల మల్లేశం, శ్రీరామ్ సంతు, చీర్ల శ్రీహరి, మరియు యూనియన్ బ్యాంక్ మేనేజర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు..





# ఉన్నత లక్ష్యాలతో కృషి చేస్తేనే విజయం

**దౌల్తాబాద్ డిసెంబర్ 29 (ప్రజాస్వరం):**

ఉన్నత లక్ష్యాలు మాత్రమే విజయానికి మార్గం అని ఎంబీఆర్ ట్రస్ట్ అధినేత మామిడి బాల్ రెడ్డి విద్యార్థులకు స్పష్టం చేశారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19771978 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, దిశ కమిటీ జిల్లా సభ్యులు బాగన్నగారి రవీందర్ రెడ్డి విద్యార్థులకు నైపుణ్యత శిక్షణ, క్రమశిక్షణ, లక్ష్య నిర్ధారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. మామిడి బాల్ రెడ్డి చెప్పారు, మారుతున్న కాలానికి అనుగుణంగా స్పష్టమైన లక్ష్యాలతో చదువుపై దృష్టి పెట్టాలి. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు. వైఫల్యాలను భయపడకుండా వాటిని అనుభవాలుగా మార్చితేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి. వారు ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా ఎదగాలని సూచించారు. ఉన్నత ఆశయాలతో చదువును ఆయుధంగా మార్చితే వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా రాష్ట్రం, దేశ అభివృద్ధికి కూడా తోడ్పడుతుందని పేర్కొన్నారు. అంతేకాక, ఎంబీఆర్ ట్రస్ట్ ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించిన పదవ తరగతి విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జూకంటి నరేందర్ రెడ్డి, అనాజిపూర్ నరసింహారెడ్డి, మోహన్ రావు, రాజయ్య, అంజయ్య పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డికి ఘన వీడ్కోలు

**దౌల్తాబాద్ డిసెంబర్ 29( ప్రజాస్వరం):**

మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)గా ఉత్తమ సేవలందించిన సత్యనారాయణ రెడ్డికి సోమవారం ముబారాస్ పూర్ ఫంక్షన్ హాల్‌లో ఘన వీడ్కోలు అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డా. వంటేరు యాదవ్ రెడ్డి, సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వక్తలు సత్యనారాయణ రెడ్డి తన ఉద్యోగ జీవితమంతా విద్యాభివృద్ధి కోసం అంకితభావంతో సేవలందించారని ప్రశంసించారు. ఎంఈఓగా ఆయన పాఠశాలల పర్యవేక్షణ, ఉపాధ్యాయుల శిక్షణ, విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరించడంలో ముందుండేవని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. విద్యాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాల్సిందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ప్రతినిధులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని శాలువాలు, జ్ఞాపికలతో సత్యనారాయణ రెడ్డిని ఘనంగా సత్కరించారు.1 అధికారులు రామస్వామి, రమేష్ గజ్వేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, సభాధ్యక్షులు రాజగోపాల్ రెడ్డి, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




# మా పొలాల వద్దకు దారి ఇవ్వండి..

- **లేకుంటే ఆత్మహత్యలే మాకు శరణ్యం.**
- **వ్యవసాయ భూములకు అడ్డంగా ఉన్న వెంచర్..**
- **వ్యవసాయ భూములకు వెళ్లడానికి దారి**
- **లెక్క ఇబ్బందులు పడుతున్న రైతులు..**
- **రోడ్డుపై బైఠాయించిన రైతులు..**
- **మస్యను పరిష్కరించిన తహసిల్దార్ గ్రేస్ బాయి..**

**నార్సింగి డిసెంబర్ 29 (ప్రజా స్వరం)**

రియల్టర్లు తమ స్వలాభం కోసం సరైన అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టడమే కాకుండా పరిసర రైతులకు కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారు, నార్సింగి మండల పరిధిలోని శంఖాపూర్ గ్రామంలో సర్వే నం. 278/పీ, 279/పీ లలో గల 2.48 ఎకరాల లో అనుమతులు తీసుకుని, దాని తో పాటు సర్వే నం 280, 281 లో గల 2.07 ఎకరాలలో ఎలాంటి అనుమతులు లేని భూమిలో శ్రీకర హౌసింగ్ పేరుతో వెంచర్ ను ఏర్పాటు చేశారు. వెంచర్ ఏర్పాటు చేయడం తో పాటు ఎలాంటి అనుమతులు లేకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, గేట్ ఏర్పాటు చేశారు. ప్రహరీ గోడ నిర్మాణం, గేట్ అమర్చి తాళం వేయడం తో వెంచర్ వెనుక వైపు పొలాలు ఉన్న రైతులకు తమ పొలాలకు రాకపోకలకు సాగించడానికి, వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్ తీసుకుని పోవడానికి ఇబ్బందులు ఎదురు కొంటున్నారు. గోడ నిర్మాణం సమయం లో సంబంధిత రైతులు అభ్యంతరం తెలిపితే తమ భూములను కాపాడడానికి గోడ, గేట్ నిర్మిస్తున్నామని, తాళం చెవి గ్రామానికి చెందిన వ్యక్తి (వెంచర్ వాచ్మెన్) వద్ద ఉంచుతామని, మీకు అవసరమైనప్పుడు గేట్ తెరుస్తామని వెంచర్ వారు హామీ ఇచ్చారు. 15 అక్టోబర్ నాడు గేట్ తెరవకుండా తమకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పంట చేతికి అంది వచ్చే సమయం లో ఇదేంటని, దారి ఇస్తామని ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నిస్తూ రైతులు వెంచర్ ముందు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న శంఖాపూర్ పంచాయతీ కార్యదర్శి మౌనిక రైతుల సమక్షం లో వెంచర్ నిర్వాహకులతో మాట్లాడి సమస్యను తీర్చారు. మళ్ళీ సోమవారం ఉదయం రైతులు తమకు నాట్లు వేయడానికి తాళం తీయడం లేదని, గత నెల రోజుల నుంచి ఇబ్బంది పెడుతున్నారని, నారు ముదిరిపోతుందని, నాట్లు వేసే సమయం కూడా మించి పోతుందని, తాము వ్యవసాయం చేయడం, బ్రతకడం ఎలా అని ఆందోళన పడుతూ వెంచర్ ముందు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మౌనిక చేరుకుని రైతులను సముదాయించడానికి ప్రయత్నించారు. కానీ, రైతులు ఆర్డీఓ రావాలని, తమ సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించారు. స్థానిక తహసీల్దార్ గ్రేస్ బాయి, ఆర్ ఐ మేఘన, జీపీఓ వైష్ణవి తో పాటు చేరుకుని రైతులతో చర్చించారు. గతం లో కూడా పంచాయతీ కార్యదర్శి మౌనిక సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించారని, వెంచర్ నిర్వాహకులు తాత్కాలికంగా తాళం తీసి మళ్ళీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆర్డీఓ వచ్చి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పట్టు పట్టారు.





తాము దారి విషయమై మూడు నెలల క్రితం ప్రజా వానిలో కలెక్టర్ కు దరఖాస్తు చేశామని అన్నారు. గత వారం లో ఇదే విషయమై డీపీఓ కు కూడా దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. గత వారం లో తహసీల్దార్ రైతులను పిలిపించి సర్వేయర్ ట్రైనింగ్ లో ఉన్నారని, తిరిగి వచ్చాక సర్వే జరిపి పరిష్కరిస్తానని అన్నారని, ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం జరగలేదని వాదించారు. ఇలా సాగదీస్తూ పోతే తాము నాట్లు వేసేది ఎప్పుడని, వ్యవసాయం చేయకపోతే ఎలా బ్రతకాలని, తమకు చావే శరణ్యం అని ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు. తహసీల్దార్ గ్రేస్ బాయి, స్థానిక ఎస్ఐ బీమరి సృజన రైతులను సముదాయిస్తూ వెంచర్ నిర్వాహకులతో మాట్లాడి సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. వీలైనంత త్వరగా సర్వే జరిపి నక్షా లో రోడ్డు ఉంటే ఖచ్చితంగా రోడ్డు ను వదిలేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వెంచర్ నిర్వాహకులతో ఫోన్ లో మాట్లాడి గెట్ తాళం తీసే విధంగా తాళం చెవులు రైతులకు అందుబాటులో ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శి వద్ద ఉంచేలా ఒప్పించారు.

# దౌల్తాబాద్‌లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల ఉచిత పంపిణీ

**దౌల్తాబాద్, (ప్రజాస్వరం):**

పశుసంపద ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో సోమవారం గొర్రెలు, మేకలకు వ్యాపించే నట్టల నివారణ కోసం ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో, పశుసంవర్ధక శాఖ సహకారంతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్, ఉపసర్పంచ్ అది బాలకృష్ణ, గ్రామ పాలకవర్గం సభ్యులు, పశువైద్యాధికారి( డాక్టర్) పర్శరామ్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గొర్రెలు-మేకల పెంపక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులకు నట్టల నివారణ మందులను పశువులకు వేయడంతో పాటు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ మాట్లాడుతూ, పశుసంపద రైతుల ఆర్థిక వెన్నెముక అని పేర్కొన్నారు. గొర్రెలు, మేకల పెంపకమే అనేక కుటుంబాలకు జీవనాధారమైందని, అలాంటి పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతు కుటుంబం సుఖసంతోషాలతో ఉంటుందని తెలిపారు. రైతులు ప్రతిరోజూ ఎంతో కష్టపడి మూగజీవాలను పోషిస్తున్నప్పటికీ, ప్రకృతి వైఫల్యాలు, వాతావరణ మార్పుల కారణంగా పశువులకు నట్టలు, ఇతర చర్మ వ్యాధులు రావడం సాధారణమని అన్నారు. మనుషులైతే తమ ఆరోగ్య సమస్యలను చెప్పుకొని వైద్యుల వద్ద చికిత్స పొందే అవకాశం ఉంటుందని, కానీ మూగజీవాలకు ఆ అవకాశం లేదని ఆమె అన్నారు. అందుకే ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా ఉచితంగా నట్టల నివారణ మందులను అందించడం రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు క్రమం తప్పకుండా మందులు వేయించాలని, పశువుల ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. పశువైద్యాధికారి డాక్టర్ పర్శరామ్ మాట్లాడుతూ,



నట్టల వల్ల పశువుల్లో రక్తహీనత, బరువు తగ్గడం, పాల ఉత్పత్తి తగ్గడం వంటి సమస్యలు వస్తాయని వివరించారు. సమయానికి నివారణ మందులు వేయడం ద్వారా ఈ సమస్యలను పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. రైతులు పశువుల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగరాజు, తూర్పు శ్రీకాంత్, పులి గారి ప్రవీణ్ గౌడ్, అల్వాల వంశీ, తాజా మాజీ వార్డు సభ్యులు జీర్కపల్లి పవన్ కళ్యాణ్, బి ఆర్ ఎస్ నాయకులు జీర్కపల్లి నరేష్, ముక్కెర నర్సింలు, కాంగ్రెస్ నాయకులు తలారి ఏసు, కర్రెల మల్లేశం తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం లో యువతకు హెచ్చరికలు సీఐ కత్తి శ్రీనివాసులు.

**బంగారుపాలెం,డిసెంబర్ 29(ప్రజాస్వరం):**



చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిధిలో 2026వ నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి తెలియచేస్తూ, డిసెంబర్ 31వ తేదీ రాత్రి ఎట్టి పరిస్థితుల లో యువకులు గాని మద్యం సేవించేవారు గాని టూవీలర్ వెహికల్స్ కు సైలెన్సర్లు తీసి ఎక్కువ స్పీడ్ గా వెళ్లిన ఎవరికైనా ఇబ్బంది కలిగించిన మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన రోడ్లపై నిబంధనలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపట్టిన కేక్ కటింగ్ లాంటివి చేసిన డాబాలలో, రెస్టారెంట్లలో గాని మద్యం పట్ల రాణించిన ఎటువంటి గొడవలకు కారణమైన అటువంటి డాబా యజమానులపై హోటల్ యజమానులపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని, టు వీలర్ సైలెన్సులు తీసి వాహనాలు నడిపిన యువతపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని సీఐ కత్తి శ్రీనివాసులు హెచ్చరించారు. నూతన సంవత్సరానికి ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని చెడు ప్రవర్తనలతో ఇతరులకు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని అటువంటి వారికి హెచ్చరికలు జారీ చేస్తూ, ఎవరు కూడా హద్దు మీరి ప్రవర్తించిన అటువంటి వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని అనవసరంగా కేసుల వరకు వెళ్లకుండా చూసుకోవడం మంచిదని యువతకు సీఐ కత్తి శ్రీనివాసులు హెచ్చరికలు జారీ చేస్తూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో గడపాలని మండల ప్రజలకు సీఐ కత్తి శ్రీనివాసులు ఆశీర్వదించారు.




## ఎం.ఎస్.ఎఫ్.ఎస్ పోటీల ఛాంపియన్ గాజువాక ఎస్. ఎఫ్ ఎస్. స్కూల్

- **రన్నరప్ గా సీతమ్మధార ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్**
- **ముగిసిన ద్విరాష్ట్ర క్రీడా, సాంస్కృతిక పోటీలు**

**సీతమ్మధార,డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

గత మూడు రోజులుగా సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో జరుగుతున్న 11వ ఎంఎస్ఎఫ్ఎస్ ద్వి రాష్ట్ర క్రీడా సాంస్కృతిక పోటీలు సోమవారం సాయంత్రం ఘనంగా ముగిశాయి ఈ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్ షిప్పు గాజువాక ఎస్ఎఫ్ఎస్ స్కూల్ గెలుచుకోగా, రన్నరప్ ట్రోఫీ ని సీతమ్మధార స్కూలు కైవసం చేసుకుంది.పోటీల ప్రధాన నిర్వాహకులు రెవరెండ్ ఫాదర్ మనోజ్ అధ్యక్షతన జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్స్ జనరల్ మేనేజర్ రెవరెండ్ ఫాదర్ బి. సురేష్ బాబు ఫార్మేషన్ విభాగ జనరల్ మేనేజర్ (గోవా) రెవరెండ్ ఫాదర్ బెనడైట్ డిసోజాలు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోటీల నిర్వాహకులు మనోజ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఈ మీట్ నిర్వహించడం గర్వాంగా ఉందన్నారు. ఎంతో పండుగ వాతావరణం లో ఉత్సాహ్వాంతంగా ఈ పోటిల్లో రెండు రాష్ట్రాల విద్యార్థులు పాల్గున్నారని మనోజ్ పేర్కొన్నారు. ఛాంపియన్ షిప్పు కైవసం చేసుకున్న గాజువాక ఎస్ఎఫ్ఎస్ స్కూల్ టీం, రన్నరప్ సీతమ్మధార ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ టీం ట్రోఫీలను చేత పట్టుకొని మైదానంలో వందలాది మంది క్రీడాకారుల కేరింతల మధ్య టాప్లెస్ జీపులో తిరిగి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాగా సోమవారం ఫాన్సీ డ్రెస్ పోటీల్లో గాజువాక ఎస్ఎఫ్ ఎస్ స్కూల్, కొటక్ సెలెషన్ స్కూల్, శాంతినగర్ ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ (సిబిఎస్సి) సెయింట్ అలోసియస్ స్కూల్, రాజుపాలెం ఎస్ఎఫ్ఎస్ స్కూల్, నాగులపాలెం ఎస్ఎఫ్ఎస్ స్కూల్ గెలుచుకున్నాయి.న్యాయం నిర్ణేతలుగా ప్రముఖ రంగస్థల దర్శకుడు బొడ్డేటి చంద్రశేఖర్, బుల్లితెర చిత్ర దర్శకులు సత్తివాడ శ్రీకాంత్ లు వ్యవహరించారు. పాటల పోటీలలో గాజువాక ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్, శాంతి నగర్ లు ప్రథమ స్థానం పొందగా ద్వితీయ స్థానాన్ని పామిడి ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ గెలుచుకుంది. ప్రముఖ గాయకులు డబ్బీరు సత్యప్రసాద్, జానపద గాయకులు కే.ఆదినారాయణ, రాధలు న్యాయ నిర్నేతలుగా వ్యవహరించారు.

## ఫుట్బాల్ టోర్నమెంట్ కు వేణు ప్రోత్సాహం అభినందనీయం

- **వాసుపల్లి చేతుల మీదుగా రూ.10, 000 సాయం**

**విశాఖపట్నం, డిసెంబర్ 29(ప్రజాస్వరం):**



ఫుట్బాల్ క్రీడలకు చేయూతనందించిన వైయస్సార్సీపి 30వ వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు వేణు ప్రోత్సాహం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అభినందించారు. ఈ మేరకు ఆశీర్లమెట్ట కార్యాలయంలో వేణు సమకూర్చిన రూ.10,000 నగదును మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ చేతులమీదుగా క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ హరీష్ మెమోరియల్ ఫ్లాడ్ లైట్ బీచ్ 5 ఏ సైడ్ ఫుట్బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న అరుణ్ కుమార్ బాయ్స్ కు అభినందనలు తెలియజేస్తూ క్రీడలు విజయవంతం కావాలని వాసుపల్లి ఆకాంక్షించారు. గంగమ్మ తల్లి ఆలయం వద్ద కోస్టల్ బ్యాటరీ బీచ్ గ్రౌండ్స్ లో జరగనున్న ఫుట్బాల్ క్రీడలకు 30 వార్డ్ బీసీ సెల్ అధ్యక్షుడు వేణు ప్రోత్సాహం అందించారన్నారు. క్రీడాకారులకు కాన్ఫిడెన్స్ తో పాటు సెల్ఫ్ డిఫెన్స్, గెలుపు ఓటమిలు తీసుకోవాలన్నారు. క్రీడాకారులకు ఇటువంటి ప్రోత్సాహం అందిస్తే మరిన్ని విజయాలు తీసుకువస్తారని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ళ రామరాజు జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్, స్టేట్ సంస్కృత విభాగం సెక్రెటరీ సాగర్,చోడపిల్లి శివ, చేపల నూకరాజు టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, 30వ వార్డు దక్షిణ వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి

- **గ్రేటర్ పరిధిలోని మండలల్లో అక్రిడిటేషన్ల సంఖ్య పెంచాలి**
- **ఐ అండ్ పిఆర్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన టి యు డబ్ల్యూ (ఐజెయు) బృందం**

**హైదరాబాద్, డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

గ్రేటర్ హైదరాబాద్ పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా జీవోలో సవరింపులు చేపట్టాలని కోరుతూ టి యు డబ్ల్యూ జే (ఐజయు) బృందం సమాచార శాఖ కమిషనర్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సచివాలయం లోని ఐ అండ్ పిఆర్ కార్యాలయంలో ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్, మేడ్చల్ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం పాషా, మేడ్చల్ కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణలు సమస్యను ఆమెకు వివరించారు. గ్రేటర్ పరిధిలోని అర్బన్ మండలాలలో ప్రధాన పత్రికలలో నలుగురు నుంచి ఐదుగురు జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని ఆమెకు తెలిపారు. నూతన జీవో 252 ద్వారా ఒక పత్రికకు మండలానికి ఒకే అక్రిడిటేషన్ పొందే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన ముగ్గురు నలుగురికి అక్రిడిటేషన్ అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. రూరల్ మండలాలతో కాకుండా అర్బన్ మండలాలను ప్రత్యేకంగా చూడాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆవేదనలు దృష్టిలో ఉంచుకొని జీవోలో సవరణలు చేసి న్యాయం చేయాలని కోరారు.



**సానుకూలంగా స్పందించిన కమిషనర్**

గ్రేటర్ పరిధిలోని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్య పై పౌర సంబంధాలు, సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక సానుకూలంగా స్పందించారు. అర్బన్ మండలాలలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వడం న్యాయబద్ధమైనదని తెలిపారు. త్వరలోనే మంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీని ఇచ్చారు.



## కౌకుంట్ల పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

**దేవరకద్ర డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

కౌకుంట్ల మండల కేంద్రంలోని గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ నరేష్ కుమార్ భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ.. పాత గ్రామ పంచాయతీ భవనంలో ఎంపీడీఓ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. పంచాయతీ కార్యాలయం ప్రవేట్ భవనంలో కొనసాగుతున్న వల్ల నూతన భవన కోసం ఎన్.ఆర్ ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, పంచాయతీ రాజ్ ఏ.ఈ కార్యదర్శి మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు ఉప సర్పంచ్ లక్ష్మీ కాంతారావు మరియు ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ జిల్లాలను వణికిస్తున్న చలి!

**హైదరాబాద్ డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

తెలంగాణలో చలి తీవ్రత పెరిగిపోయింది. అనేక జిల్లాల్లో 10 డిగ్రీలలోపే ఉష్ణోగ్రతలు రికార్డవుతు న్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఉదయం ఎండ వచ్చేవరకు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. చలితీవ్రత ఎప్పటికీ తగ్గుముఖం పడుతుందోనని జనాలు ఎదురుచూస్తున్నారు. అయితే, చలి తీవ్రత ఇప్పట్లో తగ్గేలా లేదు. సోమ, మంగళవారాల్లో మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణ లోని 14 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే 23 డిగ్రీల ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. కుమురం భీం ఆసిఫాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో నిన్న ఆదివారం ఉష్ణోగ్రతలు 7.5 డిగ్రీల లోపు నమోదయ్యా యి. అలాగే,సోమ, మంగళవారం, కామారెడ్డి, మెదక్, నిర్మల్, వికారాబా ద్, సిద్దిపేట, హైదరాబాద్, రంగారెడ్డి, నాగర్కర్నూల్, జగిత్యాల, మహబూబ్ నగర్, వరంగల్, హనుమకొండ, జనగామ, జయశంకర్భూపాలపల్లి జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉంటుందని,వాతావరణ శాఖ వెల్లడించింది.



### 14 ఏళ్ల నిరీక్షణకు ముగింపు

## హంతకుడికి ఉరి

- **ఏళ్ల తరబడి సాగిన పోరాటానికి IIIవ అదనపు జిల్లా న్యాయమూర్తి తుది తీర్పు**

**కూకట్ పల్లి,డిసెంబర్ 29 (ప్రజాస్వరం):**



న్యాయం ఆలస్యమైనా నేరస్థులు తప్పించుకోలేరని మరోసారి రుజువైంది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సనత్నగర్ పోలీస్ స్టేషన్ హద్దుల్లో 2011లో భరత్ నగర్ను వణికించిన సంచలన హత్య కేసులో కోర్టు చారిత్రక తీర్పు వెలువరించింది. మహిళను కత్తితో అత్యంత కిరాతకంగా పొడిచి హతమార్చిన నిందితుడికి మరణశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన నిర్ణయం తీసుకుంది. దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ న్యాయ పోరాటం అనంతరం, నిందితుడైన కరణ్ సింగ్ అలియాస్ కమ్మ సింగ్ ను దోషిగా తేలుస్తూ IIIవ అదనపు జిల్లా న్యాయమూర్తి మండా వెంకటేశ్వరరావు సోమవారం తుది తీర్పు ప్రకటించారు. ఈ తీర్పుతో బాధిత కుటుంబానికి ఎట్టకేలకు న్యాయం దక్కగా, సమాజానికి గట్టి హెచ్చరికగా నిలిచింది. కిరాతకత్వానికి పరాకాష్ట: అక్రమ సంబంధమే హత్యకు కారణం కేసు విచారణలో బయటపడిన నిజాలు విస్తుగొలిపించేవిగా ఉన్నాయి. నిందితుడు కరణ్ సింగ్కు, అతని సవతి తల్లి కుమార్తె అయిన మాయ కౌర్తో అక్రమ సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ వివాహేతర సంబంధమే చివరికి హత్యకు దారి తీసినట్లు పోలీసులు నిర్ధారించారు. సనత్నగర్కు చెందిన అప్పటి పీసీ కప్పరి రాము ఫిర్యాదు మేరకు అప్పటి ఇన్స్పెక్టర్ జి. బస్వా రెడ్డి హత్య కేసు నమోదు చేశారు. అనంతరం ఇన్స్పెక్టర్ సాయి శ్రీనివాస్ రావు అత్యంత పటిష్టంగా దర్యాప్తు చేపట్టి, బలమైన ఆధారాలతో నిందితుడిపై చార్జిషీట్ దాఖలు చేయడంతో కేసు న్యాయస్థానంలో నిలిచింది. పద్నాలుగు ఏళ్ల తర్వాత అయినా నిందితుడికి మరణశిక్ష పడటం బాధితురాలి కుటుంబానికి ఊరట కలిగించింది. పోలీసుల పట్టుదలకే ఈ తీర్పు : సీపీ అవినాష్ మొహంతి కోర్టు తీర్పుపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి స్పందిస్తూ, ఈ కేసులో అహర్నిశలు శ్రమించిన అధికారులను అభినందించారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన నలుగురు వ్యక్తుల బైండోవర్

**కరీంనగర్ రూరల్,డిసెంబర్ 29 (ప్రజాస్వరం):**



ఇటీవల కరీంనగర్ పరిసర ప్రాంతాలలో అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన సుదగోని భరద్వాజ్, పోగుల సాయిచంద్, గాలిపెల్లి రాకేష్ మరియు కుమ్మరి రాకేష్ అనువారిపై కేసులు నమోదు చేసి మరొకసారి ఎలాంటి చట్టవ్యతిరేకమైన పనులు చేయకుండా ఉండాలని కరీంనగర్ రూరల్ ఏం ఆర్ ఓ ముందు ప్రవేశపెట్టి లక్ష రూపాయల పూచీకతుపై బైండోవర్ చేయడమైనది, మరియు ఇకపై ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడినట్లయితే వారిపై పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హేచ్చరించాడు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల దుర్గం తిరుపతికి డాక్టరేట్

- **మణిపూర్ లోని ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుంచి ప్రకటన**
- **హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, బోధన, బోధనేతర సిబ్బంది**

**బెల్లంపల్లి డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాటనీ సీనియర్ అధ్యాపకులు దుర్గం తిరుపతి పిహెచ్డి డాక్టరేట్ అందుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. మణిపూర్ లోని "ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ"లో తిరుపతి పిహెచ్డి చేశారు. ఆ యూనివర్సిటీలోని డాక్టర్ శోభిత్ కుమార్ శ్రీవాత్సవ్ గైడ్ షిప్ లో "మెడిసినల్ ప్లాంట్స్ ఫర్ యాంటీ వైరల్ పొటెన్షియల్ ఫైండింగ్ ఫ్రమ్ ఇండియన్ కాంటాక్ట్స్" అనే అంశంపై పరిశోధన చేశారు. పరిశోధన పూర్తి కాగా సోమవారం యూనివర్సిటీలో ఓపెన్ వైవా నిర్వహించారు. తిరుపతి వ్యక్తం చేసిన పరిశోధన అంశాలు ఎగ్జామినర్లను సంతృప్తి పరచడంతో ఆయనకు పీహెచ్డీ డాక్టరేట్ ప్రకటించారు.

**మారుమూల ఇట్యాల గ్రామం నుంచి...**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం చిట్యాల గ్రామానికి చెందిన దుర్గం తిరుపతి 2008లో తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి బాటనీ సబ్జెక్టులో పీజీ పట్టా పొందారు. అనంతరం అదే ఏడాది డిగ్రీ ఒప్పంద అధ్యాపకుడిగా చేరి వివిధ కళాశాలల్లో పనిచేసి ప్రస్తుతం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన మణిపూర్ లోని ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో పిహెచ్డి సీటు పొంది పరిశోధన పూర్తి చేశారు. ఆయన పిహెచ్డి వంటి ఉన్నత డిగ్రీని పొందడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు, ఊరి ప్రజలు, బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, కళాశాల సూపరిండెంట్ భోదనేతర సిబ్బంది, విద్యార్థులు, హర్షం వ్యక్తం చేశారు.



# కలం పట్టిన చేతికే గ్రామ పాలన బాధ్యతలు


- ప్రజల గొంతుగా నిలిచిన పాత్రికేయుడికి ప్రజలే అధికార ముద్ర
- గ్రామ సర్పంచిగా దామోదర్ రెడ్డి ఘన విజయం అభినందనీయం
- కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి,డిసెంబర్ 29 (ప్రజాస్వరం):**

ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు కలం పట్టిన ఒక పాత్రికేయుడు, నేడు అదే ప్రజల సేవ కోసం పాలనా బాధ్యతలు చేపట్టేందుకు ప్రజలే అధికారం అప్పగించారని, తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామ ప్రెసిడెంట్‌గా దామోదర్ రెడ్డి ఘన విజయం సాధించడం ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రశంసించారు. సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గ కార్యాలయం హేమ దుర్గాభవన్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్‌ను దామోదర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఆయనను హృదయపూర్వకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధుల్లో రాజ్ న్యూస్ రిపోర్టర్‌గా పనిచేసిన దామోదర్ రెడ్డి, ప్రజా సమస్యలను నేరుగా ప్రభుత్వాల, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. నీటి సమస్యలు, మౌలిక వసతుల లోపాలు, పేదల సమస్యలు, అన్యాయాలపై నిరంతరం ప్రశ్నించిన పాత్రికేయుడిగా ప్రజల్లో విశ్వాసం పొందారని, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు ప్రకటించడంతో ప్రజాసేవను మరింత ప్రత్యక్షంగా చేయాలనే సంకల్పంతో తన స్వగ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలోకి దిగిన దామోదర్ రెడ్డి, ప్రజల నమ్మకాన్ని ఓట్ల రూపంలో మార్చుకొని గ్రామ ప్రెసిడెంట్‌గా విజయం సాధించడం అభినందనీయమన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించిన వ్యక్తికే ప్రజలే పాలన బాధ్యతలు అప్పగించడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలాన్ని చాటిందన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీపడకుండా పనిచేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా, సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తానని, గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇస్తానని దామోదర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, రాఘవేంద్ర, విటల్ రెడ్డి,మొయినుద్దీన్, హమీద్,కొండల్ రెడ్డి,కిట్టు, రజినీకాంత్,తిరుపతయ్య, మధుమోహన్,వినయ్ ముదిరాజ్ తదితరులు పాల్గొని దామోదర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



# అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.

- రెవెన్యూ, అటవీ, దేవాదాయ శాఖల భూములపై కమిటీ వేయాలి.
- పెబ్బేరు డివిజన్, సంత పరిష్కారానికి చొరవ చూపాలి.
- వనపర్తి పట్టణ అభివృద్ధికి 50 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి.
- గణప సముద్రం రిజర్వాయర్ రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

వనపర్తి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలపై వివిధ శాఖల అధికారులతో పాటు ప్రభుత్వం వెంటనే స్పందించి సత్వర పరిష్కారానికి మార్గం సుగమం చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సోమవారం అసెంబ్లీలో తన గళాన్ని విప్పారు. వనపర్తి శివారులో గల నాగవరం, రాజనగరం గ్రామాల పరిధిలో రెవెన్యూ భూములకు సంబంధించిన కొన్ని సర్వే నంబర్లు పొరపాటున దేవాదాయ భూములుగా నమోదయి ఉన్నాయని వాటిపై దేవాదాయ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్త సమావేశం నిర్వహించి పరిష్కరించాలని కోరారు. వనపర్తి బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన రెవెన్యూ, అటవీ శాఖల మధ్య నెలకొన్న సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. ఖాన్ చెరువు నిర్మాణానికి సంబంధించిన 600 మీటర్ల పొడవు కాలువ నిర్మాణం సైతం ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం ఆగి ఉందని దానిని వెంటనే క్లియర్ చేయాలని చెప్పారు. ఆముదాల బండ తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల సమస్య, పంచాయతీరాజ్ శాఖ రోడ్ల నిర్మాణం, రెన్యువల్ సమస్యల పరిష్కారం చేపట్టాలని సూచించారు. పెబ్బేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతోపాటు సంతకు సంబంధించిన ఫైల్స్ వెంటనే క్లియర్ చేయాలని తెలిపారు. వనపర్తి పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని 50 కోట్లు మంజూరు చేయాలని, గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్ తోపాటు గణపసముద్రం రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి చేయూత

**విశాఖపట్నం,డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

జర్నలిస్టుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతిస్తామని మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా జర్నలిస్టుల యూనియన్లు మరియు పత్రికలకు ప్రకటనలు ఇచ్చే విషయమై మున్సిపల్ కమిషనర్ తో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సోమవారం పి. జె. ఆర్ ఎస్ లో చర్చించింది. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పి.నారాయణ్, కార్యదర్శి జి. శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఎన్. రామకృష్ణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కె. మదన్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ లు మున్సిపల్ కమిషనర్ కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు న్యాయం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు డైరీలు మరియు క్యాలెండర్లకు ప్రకటనలు ఇచ్చే విషయమై కమిషనర్ సుముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.



# స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు త్వరగా పూర్తి చేయండి.

- సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తాం
- పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్)

**గాజువాక,డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

87వ వార్డ్ పరిధిలో సిద్ధార్థ నగర్ మరియు కళింగ వీధి మధ్యలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు జరుగుతున్న పనులను రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశానుసారం రానున్న సంక్రాంతి సంబరాలు ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించాలని సంబంధిత కాంట్రాక్టరను కలిసి జరుగుతున్న పనులు నాణ్యత తగ్గకుండా త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు,బెల్లంకొండ రాజన్ రాజు ,సంద్రాన రాజేష్, వర్క్ ఇన్స్పెక్టర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలి.

**వనపర్తి,డిసెంబరు 29 (ప్రజాస్వరం):**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 30 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదు, అర్జీని సవివరంగా పరిశీలించి సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన పెండింగ్ అర్జీలను కూడా వారంలోపు పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సేవలతోనే స్థిరమైన మార్పు

**నాచారం,డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

ప్రజాసేవ అనేది ప్రభుత్వ కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతగా మారాల్సిన అవసరం ఉందని సామాజిక నాయకుడు శ్రీరామ్ వెంకటేష్ అన్నారు. న్యూఢిల్లీ కన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో "దేశ నిర్మాణంలో సామూహిక బాధ్యత" అంశంపై జరిగిన జాతీయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆరోగ్యం, పోషణ, ప్రకృతి పరిరక్షణ, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. సామాజిక సేవల ద్వారా సమాజంలో స్థిరమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ రామ్ చంద్ర సిహాగ్ (హనీ బీ మ్యాన్ ఆఫ్ ఇండియా),ఎంపీలు, ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.





# వైకల్యం శరీరానికే... లక్ష్య సాధనకు కాదు

- దివ్యాంగులు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి
- దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి
- దివ్యాంగ బాలుడు అశ్విన్ ప్రతిభకు కలెక్టర్ ఆదర్శ సురభి అభినందన

**వనపర్తి,డిసెంబర్ 29 (ప్రజాస్వరం):**

వైకల్యం అనేది శరీరానికి మాత్రమే గానీ లక్ష్య సాధనకు కాదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. దివ్యాంగులు పట్టుదలతో ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. సోమవారం వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల్లో అపారమైన పట్టుదల, స్ఫూర్తి ఉన్నాయని, అందువల్లే సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో వారు రాణిస్తున్నారని తెలిపారు. వాస్తవానికి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 3న నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా ఈ రోజు కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి జనవరి 2026లో ప్రత్యేకంగా దివ్యాంగుల కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజావాణి తేదీని త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. దివ్యాంగుల కమిటీ సూచనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**అశ్విన్ ప్రతిభకు కలెక్టర్ ప్రశంస**

బాలానగర్ ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతూ అసాధారణ ప్రతిభ కనబరుస్తున్న దివ్యాంగ బాలుడు అశ్విన్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అశ్విన్ తండ్రి యాదగిరి. చిన్న వయసులోనే రాష్ట్రాల పేర్లు చెబితే వాటి రాజధానులు, రాజధానులు చెబితే రాష్ట్రాల పేర్లు వెంటనే చెప్పడం కలెక్టర్‌ను ఆశ్చర్యానికి గురి చేసింది. బాలుడి జ్ఞాపకశక్తిని ప్రశంసిస్తూ సన్మానించారు.

**పలు సూచనలు**

అంధులకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయాలని, ఆర్థిక సాధికారత కోసం అర్హులైన దివ్యాంగులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి దివ్యాంగుల సమస్యలపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని దివ్యాంగుల కమిటీ అధ్యక్షులు మీసాల మోహన్,మధు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి,అడిషనల్ డీఆర్‌డీఓ సరోజ,మానసిక

# ప్రమాదకరంగా మారిన రోడ్డు

**చేవెళ్ల డిసెంబర్ 29(ప్రజాస్వరం):**

చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మ్యానువల్ ను అసంపూర్తిగా పూర్తిచేసి దాని చుట్టూ గ్రానైట్ రాళ్లు పెట్టి గాలికి వదిలేశారు గత ఆరు నెలలుగా ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు ప్రమాద కారంగా మారిన ఈ రోడ్డు గుండా నిత్యం వాహనాలు స్కూల్ బస్సులు నిత్యం వెళుతూ ఉంటాయని ఇంత చిన్న పనికి ఎందుకు అంత సమయం తీసుకుంటున్నారు అని అడిగితే దానికోసం ఇంజనీరు రావాలి దానికి ప్లాన్ చేయాలి దానికి డబ్బులు రిలీజ్ కావాలి అని కాకమ్మ కథలు చెబుతూనే ఉన్నాడు కాలనీలో ఇంటి పనులు మాత్రం ముక్కు పిండి వసూల్ చేస్తున్నారు ఒకవేళ పన్ను కట్టడం లేటు ఐతే అసలు పన్నుకు మిత్తి వేసి వసూలు చేస్తున్నారని వాపోయారు అతి త్వరలో ఈ మ్యానువల్ రోడ్డు పనులు సకాలంలో చేయకపోతే కాలనీ వాసులు అందరూ కలిసి మునిసిపల్ ఆఫీసును ముట్టడిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999